ప్రతి కాలనీలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలి

విశ్వేశ్వరయ్య ఇంజనీర్స్ కాలనీలో పర్యటిస్తున్న కార్పొరేటర్ సుజాత నాయక్, చంద్రశేఖర్‌రెడ్డి, తదితరులు

వనస్థలిపురం, మే 21 : ప్రతి కాలనీలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని హస్తినాపురం కార్పొరేటర్ బానోతు సుజాత నాయక్ అన్నారు. డివిజన్‌లోని విశ్వేశ్వరయ్య ఇంజనీర్స్ కాలనీలో బుధవారం పర్యటించారు. కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను, సీసీ రోడ్డును ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ, నేర నివారణలో సీసీ కెమెరాలు కీలక పాత్ర పోషిస్తాయన్నారు. శాంతి భద్రతల పరిరక్షణలో కూడా సహకరిస్తాయని తెలిపారు. కాలనీని పూర్తి స్థాయిలో అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో శశిధర్‌రెడ్డి, గోపిరెడ్డి చంద్ర శేఖర్‌రెడ్డి, బ్రహ్మారెడ్డి, సతీష్‌గౌడ్, నరసింహ, జనర్థన్, యాదయ్య, తదితరులు పాల్గొన్నారు.

పేద విద్యార్థులను ఆదుకోవాలి

దెబ్బడగూడలో విద్యార్థులకు సైకిళ్లు పంపిణీ చేస్తున్న మహేంద్ర కుమార్ రెడ్డి

కందుకూరు, మే 21 : పేద విద్యార్థులను ఆదుకోవాలని లయన్స్ క్లబ్ గవర్నర్ డాక్టర్ పి. మహేంద్ర కుమార్ రెడ్డి తెలిపారు. లయన్స్ క్లబ్ ఆఫ్ కందుకూర్ తరపున సిఫారసు చేసిన దెబ్బడగూడ గ్రామానికి చెందిన ఇద్దరు పేద విద్యార్థులు సురక్షిత, ప్రవీణకు ఉచితంగా సైకిళ్లను మంగళవారం అందజేశారు. లయన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ నార్త్ వారి గోల్డెన్ జూబ్లీ సందర్భంగా 60 సైకిళ్లను పేద బాలిక విద్యార్థులకు అందించారు. అందులో భాగంగా కందుకూరు క్లబ్ తరపున ఇద్దరు అమ్మాయిలను ఎంపిక చేసుకొని ఒక్కొక్క సైకిల్ ఖరీదు దాదాపు పదివేల విలువ చేస్తుందని ఆయన వివరించారు. పేద విద్యార్థుల సంక్షేమం కోసం క్లబ్ కృషి చేస్తుందని తెలిపారు. విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలని కోరారు. తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లా క్లబ్ అదనపు కార్యదర్శి తాళ్ల అంజయ్య, కోశాధికారి వెంకటేశ్వర్లు గుప్తా, తదితరులు పాల్గొన్నారు.

అక్రమ నీటి దందాకు చెక్

నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న బోర్లు, ట్యాంకర్లు సీజ్

జిల్లెలగూడలో బోర్లను సీజ్ చేసిన రెవెన్యూ అధికారులు

బడంగ్ పేట్, మే 21: నిబంధనలకు విరుద్ధంగా వాటర్ ట్యాంకులు నడిపిస్తే చర్యలు తప్పవని బాలాపూర్ తహసీల్దార్ ఇందిరాదేవి హెచ్చరించారు. మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని జిల్లెలగూడలో అక్రమ నీటి రవాణా చేస్తున్న వాటర్ ట్యాంకర్లను సీజ్ చేశారు. వివిధ కాలనీవాసుల అసోసియేషన్ ఫిర్యాదు మేరకు వ్యవసాయ పొలాల పేరుతో నీటి దందా కొనసాగిస్తున్నారని వస్తున్న ఫిర్యాదుల నేపథ్యంలో బోర్లను ప్లీజ్ చేయడం జరిగిందన్నారు. తహసీల్దార్ ఆదేశాల మేరకు ఆర్ఐ ప్రశాంతి బోర్లను, వాటర్ ట్యాంకర్లను సీజ్ చేశారు. వాటర్ ఫిల్టర్లు కూడ పుట్టగొడుగుల పుట్టుకొస్తున్నాయని ఆమె ఆందోళన వ్యక్తం చేశారు. ఎలాంటి అనుమతులు లేకుండా ఫిల్టర్లు ఏర్పాటు చేయడంపై ఆమె మండిపడ్డారు. వాటర్ ఫిల్టర్ల పై సంబంధిత అధికారులు పర్యవేక్షణ చేయవలసిన అవసరం ఉందన్నారు. ఎవరూ పట్టించుకోకపోవడంతో ఇష్టానుసారంగా వాటర్ ఫిల్టర్లు వెలుస్తున్నాయన్నారు. అక్రమ బోర్లకు విద్యుత్ సరఫరా నిలిపివేయాలని విద్యుత్ అధికారులకు తహసీల్దార్ ఇందిరాదేవి ఫిర్యాదు చేశారు. మీర్‌పేట్, బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో అక్రమ బోర్లు, అక్రమ వాటర్ ట్యాంకుల జాబితాను ఇవ్వాలని మున్సిపల్ కార్పొరేషన్ అధికారులకు సూచించారు. వాటర్ ట్యాంకర్లు, బోర్లకు సంబంధించిన సమాచారం అంతా హెచ్‌ఎండబ్ల్యూఎస్ అధికారుల దగ్గర ఉంటుందని మున్సిపల్ అధికారులు చెప్పడం జరిగిందని తహసీల్దార్ పేర్కొన్నారు. ఈ విషయంపై హెచ్‌ఎండబ్ల్యూఎస్ అధికారులకు అక్రమ నీటి దందా గురించి సమాచారం అందజేసినట్లు తెలిపారు. పైవేటు వ్యక్తులు నీటి వ్యాపారం చేయకుండా హెచ్‌ఎండబ్ల్యూఎస్ అధికారులే అవసరమైన వారికి నీటి సరఫరా చేస్తే బాగుంటుందని ఆమె అభిప్రాయం వ్యక్తం చేశారు. మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో అక్రమ ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా చేస్తే చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. బోర్లు సీజ్ చేసిన తరువాత కూడ యథావిధిగా ట్యాంకర్లు నడపడం పైన ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. సీజ్ చేసిన తర్వాత కూడా ట్యాంకర్లు నడిపిస్తే కేసులు నమోదు చేయిస్తామన్నారు. ఎలక్ట్రిసిటీ అధికారులు అనుమతి లేని బోర్లను సీజ్ చేయించాలన్నారు. అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో పని చేస్తేనే ఈ అక్రమాలను అరికట్టడానికి అవకాశం ఉంటుందన్నారు. అన్ని విభాగాల అధికారులు సహకరించాలని తహసీల్దార్ అన్నారు. బోర్ల ద్వారా అక్రమ నీటి వ్యాపారం చేయడం వలన కాలనీవాసుల బోర్లు ఎండిపోతున్నాయని, భూగర్భ జలాలు తగ్గిపోతున్నాయని కాలనీవాసులు ఫిర్యాదులు చేస్తున్నారన్నారు. కాలనీవాసుల ఫిర్యాదు మేరకే చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

వీధి దీపాలు వెలిగేదెన్నడో..

ఫిర్యాదులు చేసినా పట్టించుకోని అధికారులు

బడంగ్ పేట్, మే 21: భారతదేశంలో అత్యంత చెత్త మున్సిపల్ కార్పొరేషన్‌గా మీర్‌పేట్ తయారైందని బీఆర్ఎస్ పార్టీ 9వ డివిజన్ ఇన్‌చార్జి రాముడి నర్సిరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. నంది హిల్స్ రోడ్ నెంబర్ 15 నుండి టీచర్స్ కాలనీ భారతి స్కూల్ వరకు మెయిన్ రోడ్ సెంట్రల్ లైట్స్ వెలగక దాదాపు నాలుగు నెలలు అవుతున్నా ఎవరు పట్టించుకోవడంలేదని ఆయన ఆరోపించారు. ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా అధికారులు పట్టించుకోవడంలేదని ఆయన విమర్శించారు. నందిహిల్స్ రోడ్ నెంబర్ 1 నుండి 24 వరకు చాలా లైట్స్ కాలిపోయాయన్నారు. కనీసం రిపేర్ చేసే నాథుడు కరువైపోయారన్నారు. నందిహిల్స్ నుండి 60 కొత్త లైట్స్ అవసరం ఉన్నాయని, దాదాపు రెండు సంవత్సరాల నుంచి ఫిర్యాదులు చేస్తున్నా ఎవరు పట్టించుకోవడం లేదన్నారు. మెయిన్ రోడ్‌లో వెహికల్ లైట్స్ తప్ప, షాప్స్ లైట్స్ తప్ప ఎటువంటి లైట్స్ లేక నాలుగు నెలలు అవుతోందన్నారు. కాలనీలన్నీ చీకట్లో మగ్గుతున్నాయన్నారు.

లోక్ అదాలత్‌తో సమస్యలకు శాశ్వత పరిష్కారం

జాతీయ లోక్ అదాలత్ గోడ పత్రికను ఆవిష్కరిస్తున్న జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్, ప్రధాన న్యాయమూర్తి ఎస్.ఎన్. శ్రీదేవి, తదితరులు

చర్లపల్లి, మే 21 : లోక్ అదాలత్ ద్వారా ప్రజల సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని, కక్షిదారులు లోక్‌అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్, ప్రధాన న్యాయమూర్తి ఎస్.ఎన్. శ్రీదేవి పేర్కొన్నారు. కుషాయిగూడలోని జిల్లా కోర్టు ఆవరణలో బుధవారం జాతీయ లోక్ అదాలత్ గోడ పత్రికను ఆమె జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సివిల్ జడ్జి డి.కిరణ్‌కుమార్‌తో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కొన్ని సంవత్సరాల తరబడి వివాదంలో ఉన్న రెవెన్యూ, కుటుంబ సమస్యలను లోక్ అదా లత్ ద్వారా పరిష్కరించుకోవాలని ఆమె సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కోర్టు జడ్జీలు, న్యాయవాదులు, కుషాయిగూడ, చర్లపల్లి, ఘట్‌కేసర్, కీసర, నేరడ్‌మెట్, మల్కాజిగిరి పోలీస్ స్టేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

'బ్రేవరీ ఆఫ్ హనుమాన్' కథల పుస్తకం ఆవిష్కరణ

'బ్రేవరీ ఆఫ్ హనుమాన్' కథల పుస్తకాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి

ఎల్బీనగర్, మే 21: 'బ్రేవరీ ఆఫ్ హనుమాన్' కథల పుస్తకాన్ని ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి ఆవిష్కరించారు. 'బ్రేవరీ ఆఫ్ హనుమాన్' అనే బాలల సాహిత్యమును అత్యంత చిన్న వయస్సులో రచనకు ప్రేరణగా మారిన రచయిత ఆర్యను ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి రచయిత ఆర్య(8 సంవత్సరాలు) కృషిని అభినందించారు. ప్రతి ఒక్కరు రోజూ ఓ పుస్తకం, నవలలు చదవాలని ఆయన సూచించారు. తన వయసు పరిమితి కారణంగా లేఖరిగా తండ్రి అరుణ్ వ్యవహరించారని ఆర్య తెలిపారు. రాష్ట్రంలోనే అతి చిన్న వయస్కుడైన రచయితగా ఆర్యని గుర్తించాలని తండ్రి కోరుకున్నారు. ఈ పుస్తకం బ్రీ బుక్స్.కామ్ వేదికలో అందరికి అందుబాటులో ఉందని రచయిత పేర్కొన్నారు.

7,211 టన్నుల ధాన్యం సేకరణ

మేడ్చల్, మే 21: జిల్లాలో ఏర్పాటు చేసిన 14ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా ఇప్పటి వరకు 7,211.440 టన్నుల ధాన్యాన్ని సేకరించినట్టు జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఉమ్మడి శామీర్‌పేట మండలంలోని శామీర్‌పేట, అలియాబాద్, జగన్‌గూడ గ్రామాల్లోని వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, 7,211.440 టన్నుల ధాన్యాన్ని 1,055మంది రైతుల నుంచి 6,133.680 టన్నుల దొడ్డు రకం ధాన్యం, 261 మంది రైతుల నుంచి 1,077.760 టన్నుల సన్నరకం ధాన్యం కొనుగోలు చేశామన్నారు. లక్ష్యం మేరకు కొనుగోలు కేంద్రాల్లో తగినంత హమాలీలను ఏర్పాటు చేయాలని కొనుగోలు కేంద్రాల నిర్వాహకులకు సూచించారు.

రైతులు తీసువచ్చే ధాన్యంలో ప్రమాణాల ప్రకారం తేమ ఉండాలని, తాలు, మట్టి పెళ్లలు లేకుండా చూసుకోవాలని ఆయన రైతులకు సూచించారు. ప్రమాణాల మేరకు ఉన్న ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేసి, 48 గంటల్లో రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేసేందుకు చర్యలు తీసుకుంటామని ఆయన చెప్పారు.

శామీర్‌పేటలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన డీఎస్‌వో శ్రీనివాస్ రెడ్డి

ఆర్కే పురం డివిజన్ ఎన్టీఆర్‌నగర్ చౌరస్తాలో రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు చిలక ఉపేందర్ రెడ్డి, గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ బండి మధుసూదన్‌రావు, శేఖర్ ముదిరాజ్, తలాటి రమేష్ నేత, తదితరులు

- ఆర్కేపురం, మే 21

విద్యార్థులకు స్కిల్ ట్రైనింగ్ శిక్షణ శిబిరం

ఉప్పల్, మే 21: ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఉప్పల్- లక్ష్-ఇన్ఫోసిస్ ఫౌండేషన్ సంయుక్తంగా ఉద్యోగ శిక్షణా శిబిరాన్ని బుధవారం ఏర్పాటు చేశారు. శిక్షణను ప్రారంభిస్తూ ప్రిన్సిపాల్ డాక్టర్ విజయ కుమార్ కళాశాల, లక్ష్ -ఇన్ఫోసిస్ ఫౌండేషన్ తో ఒప్పందం కుదుర్చుకుందని, అందులో భాగంగా స్కిల్ ట్రైనింగ్ ఉద్యోగ శిబిరాన్ని ఏర్పాటు చేసినట్టు తెలిపారు. ఉప్పల్ కళాశాలలో డిగ్రీ చివరి సంవత్సరం పూర్తయిన విద్యార్థులే కాకుం డా ఇతర ప్రభుత్వ , ప్రైవేట్ కళాశాల విద్యార్థులు పాల్గొంటున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ ఈ ప్రోగ్రాం వారం రోజులు ఉంటుందన్నారు. శిక్షణ అనంతరం త్వరలో డిగ్రీ చివరి సంవత్సరం,డిగ్రీ పూర్తైన విద్యార్థులకు ప్లేస్‌మెంట్ డ్రైవ్ నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ రవి ప్రసాద్, ఎస్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ విశ్వనాథ్ కుమార్, లక్ష్ -ఇన్ఫోసిస్ ఫౌండేషన్ ట్రైనర్ మంజుల పాల్గొన్నారు.

డివిజన్‌లో సమస్యలు పరిష్కరించండి



జోనల్ కమిషనర్ రవికిరణ్‌కు వినతి పత్రం అందిస్తున్న కార్పొరేటర్ మేకల సునీత

నేరేడ్‌మెట్, మే 21: ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ఆదేశాల మేరకు బుధవారం జోనల్ కమిషనర్ రవి కిరణ్‌ను గౌతంనగర్ డివిజన్ కార్పొరేటర్ మేకల సునీత రాముయాదవ్ బుధవారం కలిసి డివిజన్‌లో నెలకొన్న సమస్యలు, అభివృద్ధి పనులను వేగవంతంగా చేయాలని, డివిజన్‌లో మౌలిక వసతుల కల్పనతో పాటు డ్రైనేజీ రోడ్లు, బాక్స్ డ్రైనేజీలు, పారిశుధ్య పనుల కోసం అవసరమైన నిధులు కేటాయించాలని కోరారు. అందుకు జోనల్ కమిషనర్ సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకుడు రాముయాదవ్ పాల్గొన్నారు.

నూతన నియామకం

రామంతాపూర్,మే 21: నాచారం ఇంటలెక్చవల్ ఫోరం కన్వీనర్‌గా రాజీవ్‌నగర్ ఓయూ రిటైర్డ్ ప్రొఫెసర్ డాక్టర్ బి.నరహరిని, కోకన్వీనర్ గా కనకమేడల రాంబాబును నియమించారు. జేఏసీ రాష్ట్ర చైర్మన్ నల్లా రాధాకృష్ణ బుధవారం నియామక ఉత్తర్వులు జారీ చేశారు.

అభివృద్ధిలో సంక్షేమ సంఘాల పాత్ర కీలకం

కార్పొరేటర్ లచ్చిరెడ్డిని సన్మానించి, వినతిపత్రం అందజేస్తున్న గౌతమినగర్ సంక్షేమ సంఘం నాయకులు

వనస్థలిపురం, మే 21: అభివృద్ధిలో కాలనీ సంక్షేమ సంఘాలు కీలకంగా ఉండాలని బీఎన్‌రెడ్డి నగర్ కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి అన్నారు. డివిజన్‌లోని గౌతమినగర్ కాలనీ సంక్షేమ సంఘం నూతనంగా ఎన్నికయ్యింది. కమిటీ నాయకులు బుధవారం కార్పొరేటర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి, సమస్యలు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అందరి సహకారంతో ప్రాధాన్యతా క్రమంలో అభివృద్ధి పనులు చేపడుతున్నామన్నారు. తమ దృష్టికి తీసుకువచ్చిన అన్ని సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. నూతన కమిటీ సభ్యులను అభినందించారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు సుధాకర్‌గౌడ్, కార్యదర్శి కిషన్, సాయిబాబా, రాజు, గోపిచంద్, హరిరెడ్డి, సుకుమార్, ఆంజనేయులు, లోకేష్ చారి, కరుణాకర్, తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధికి మారుపేరు చిల్కానగర్ డివిజన్

రామంతాపూర్ ,మే 21: చిల్కానగర్ డివిజన్‌లో రూ.39 లక్షలతో నిర్మిస్తున్న బ్యాంక్ కాలనీ సంక్షేమ సంఘం మొదటి అంతస్తు స్లాబ్ పనులను కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్ బుధవారం పరిశీలించారు. అనంతరం కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్ మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి ఒక్క హామీని దశలవారీగా నెరవేరుస్తూ ముందుకు సాగుతున్నామన్నారు. డివిజన్లో సుమారు రూ.90 కోట్ల నిధులతో ఇప్పటివరకు అభివృద్ధి పనులు జరిగాయన్నారు. అభివృద్ధికి సహకరిస్తున్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో అధికారులు డీఈ వెన్నెల గౌడ్, ఏఈ రాధిక, వర్క్ ఇన్‌స్పెక్టర్ కేదార్,బీఆర్ఎస్ నాయకులు ప్రవీణ్ ముదిరాజ్. నాయకులు నారాయణరెడ్డి, జగన్, శ్యామ్, తదితరులు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభం

సైదాబాద్, మే 21: కృష్ణా నగర్ కాలనీలో 15 లక్షల 40 వేల రూపాయల వ్యయంతో ఏర్పాటు చేస్తున్న నూతన సీసీ రోడ్డు నిర్మాణ పనులను బుధవారం ఐ ఎస్ సదన్ డివిజన్ కార్పొరేటర్ జంగం శ్వేత ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, రోడ్డు నిర్మాణ పనులను నాణ్యత ప్రణాళికతో చేయాలని కాంట్రాక్టర్లకు, ఇంజనీరింగ్ అధికారులకు సూచించారు. కార్యక్రమంలో జీహెచ్ఎంసీ ఏఈ శిరీష, భాగ్యనగర్ జిల్లా ఉపాధ్యక్షులు జంగం మధుకర్ రెడ్డి, కాలనీ అసోసియేషన్ సభ్యులు జైపాల్ రెడ్డి పాల్గొన్నారు.

అక్రమ నిర్మాణాల జోరు

చోద్యం చూస్తున్న అధికారులు

దుండిగల్, మే 21 :అధికారుల పర్యవేక్షణ లోపం, కిందిస్థాయి సిబ్బంది చేతివాటంతో అక్రమ నిర్మాణదారులు రెచ్చిపోతున్నారు. కొందరు తమ భవనాల నిర్మాణం కోసం మున్సిపాలిటీ నుంచి జి+2 అంతస్తులకు అనుమతులు తీసుకొని ఐదారు అంతస్తులు నిర్మిస్తున్నారు. మరికొందరు ఏకంగా మున్సిపాలిటీ నుంచి అనుమతులు పొందకుండానే నిర్మాణాలు చేపట్టడం చూస్తుంటే అధికారుల పనితీరు ఏ విధంగా ఉందో అర్థం చేసుకోవచ్చు అని అంటున్నారు స్థానికులు. ప్రధానంగా మున్సిపాలిటీ పరిధి, బౌరంపేట, సింహపురి కాలనీలో ఇటీవల అక్రమ నిర్మాణాల సంఖ్య పెరిగిపోతుందనీ స్థానికులు వాపోతున్నారు. వీటివల్ల భవిష్యత్తులో మౌలిక వసతుల కల్పన సైతం మునిసిపాలిటీకి ఇబ్బందికరంగా మారే పరిస్థితులు ఉన్నాసిబ్బంది, అధికారులు ఎందుకు మిన్నకుంటున్నారో తెలియడం లేదని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఓ వ్యక్తి 380 గజాల స్థలంలో బహుళ అంతస్తుల భవనం ని ర్మించేందుకు మునిసిపాలిటీ నుంచి టీఎస్ బిపాస్ కింద జి+2 అంతస్తులకు అనుమతులు తీసుకొని ఇప్పటికే ఏకంగా 5 అంతస్తులు నిర్మించారు. అది చాలాదన్నట్లు మళ్లీ పెంట్ హౌస్ నిర్మించేందుకు సన్నాహాలు చేస్తుండడంస్థానికులను ఆశ్చర్యానికి గురిచేస్తున్నది. అధికారులు స్పందించి అక్రమ నిర్మాణాలకు అడ్డుకట్ట వేయాలని స్థానికులు కోరుతున్నారు.

హత్యకేసులో నిందితుడికి జీవిత ఖైదీ

ఘట్‌కేసర్, మే 21: మహిళలను చెట్ల పొదల్లోకి తీసుకు వెళ్లి లైంగిదాడి, హత్య చేసిన నిందితునికి మేడ్చల్ అడిషనల్ జిల్లా జడ్జి జీవిత ఖైదీతో పాటు జరిమానా విధించారు.

ఘట్ కేసర్ ఇన్‌స్పెక్టర్ పరశురాం తెలిపిన వివరాల ప్రకారం...2021 జనవరి 4న ఘట్ కేసర్ పోలీస్‌స్టేషన్ పరిధి అంకుషాపూర్ గ్రామ శివారులోని రైల్వేట్రాక్ వద్ద ఉన్న నిర్మానుష్య ప్రాంతంలోని ముండ్లపొదల్లో గుర్తుతెలియని మృతదేహం ఉన్న ట్లు సమాచారం అందుకున్న పోలీసు లు సంఘటనా స్థలానికి చేరుకుని మహిళ మృతదేహాన్ని స్వాధీనం చేసుకున్నారు. మృతదేహాన్ని పంచనామా జరిపిన అనంతరం పోస్టుమార్టం తరలించారు. గుర్తు తెలియని మహిళ నగరానికి చెందిన కూర వెంకటమ్మని తెలుసుకున్న పోలీసులు ఆ దిశలో విచారణ జరపగా సంగారెడ్డి జిల్లా కంది మండలం ఆరుట్ల గ్రామానికి చెందిన మైనంపల్లి రాములు అలియాస్ బొట్టు రాములు(47) లైంగిదాడి చేసి హత్య చేయడంతో పాటు ముఖాన్ని గుర్తుపట్ట కుండా కాల్చినట్లు గుర్తించి అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు.

అప్పటి ఇన్‌స్పెక్టర్ చంద్రబాబు పూర్తి ఆధారాలతో చార్జిషీట్ దాఖలు చేయగా బుధవారం జిల్లా అడిషనల్ జడ్జి పూర్వపరాలు పరిశీలించి నిందితుడిపై నేరం రుజువు కావడంతో అతనికి జీవిత ఖైదీ, రూ.8వేల జరిమానా విధించారు.నేరాలకు పాల్పడితే శిక్ష తప్పదని, ఎంతటివారైనా నేరం నుంచి తప్పించుకోలేరని ఇన్‌స్పెక్టర్ పరశురాం తెలిపారు.

ఉపాధ్యాయులు బోధన పద్ధతులు మార్చుకోవాలి

మాట్లాడుతున్న జిల్లా విద్యాశాఖ అధికారి ఐ.విజయకుమారి

మేడ్చల్‌కలెక్టరేట్,మే21: శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా విద్యాశాఖ అధికారి ఐ.విజయకుమారి ఉపాధ్యాయులకు సూచించారు. బుధవారం నాగారం సెయింట్ మార్టిన్ పాఠశాలలో ఎంఈవో జమధగ్ని ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉపాధ్యాయులకు శిక్షణ కార్యక్రమానికి డీఈఓ ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా మె మాట్లాడుతూ మారుతున్న కాలానికి అనుగుణంగా ప్రతి ఉపాధ్యాయుడు బోధన పద్ధతులను మార్చుకోవాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలలపై నమ్మకం పెంచి,తరగతి వారీ గా కనీస సామర్థ్యాలను సాధించే విధంగా కృషి చేయాలన్నారు. ఐదు రోజుల శిక్షణ శిబిరాలను ప్రతి ఒక్క ఉపాధ్యాయుడు విని యోగించుకొని జిల్లాను విద్యా ప్రమాణాల్లో మొదటి స్థానంలో నిలపాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో శిక్షకులు, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

పేదల సంక్షేమానికి ప్రభుత్వం కృషి

బామపల్లిలో శంకుస్థాపన చేస్తున్న నాయకులు

కందుకూరు, మే 21 : పేదల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తున్నట్లు మార్కెట్ చైర్మన్ కృష్ణ నాయక్ తెలిపారు. బాచుపల్లి గ్రామంలో 23 మందికి ఇళ్లు మంజూరు అయ్యాయని. మంగళవారం భూమి పూజ నిర్వహించి లబ్ధిదారులకు మంజూరు పత్రాలను అందజేశామని తెలిపారు. ఈ సందర్భంగా మాజీ జెడ్పీటీసీ బొక్క జంగారెడ్డి, జిల్లా గ్రంథాలయాల మాజీ చైర్మన్ కప్పాటి పాండురంగారెడ్డి తో కలిసి మాట్లాడుతూ, అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఎవరైనా నిరుపేదలు ఉంటే వారందరికీ కేటాయిస్తామని వివరించారు. ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, మండల కోఆర్డినేటర్ ఎండి అఫ్జల్ బేగ్, మండల యూత్ అధ్యక్షుడు సొడపు వెంకటేష్ గౌడ్, మాజీ సర్పంచ్ యాలాల శ్రీనివాస్, ఇందిరమ్మ కమిటీ అధ్యక్షుడు విజయ్, నవీన్ గౌడ్, మాధవి, యుగంధర్ రెడ్డి, నాయకులు బాల మలేష్ యాదవ్, కృష్ణ, వెంకటేష్, రాజశేఖర్, శ్రీశైలం, సుధాకర్, రాములు, జాన్, రాజు, నరేందర్, కుమార్, కృష్ణ, అంజయ్య, శ్రీశైలం, తదితరులు పాల్గొన్నారు.

దావూద్‌గూడలో....

మండల పరిధిలోని దావూద్ గూడలో ఇందిరమ్మ ఇళ్లు మంజూరైన లబ్ధిదారులకు మంజూరు పత్రాలను అందజేసి శంకుస్థాపన చేశారు.

కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ కృష్ణా నాయక్, మాజీ జెడ్పీటీసీ బొక్క జంగారెడ్డి, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు సొడపు వెంకటేష్ గౌడ్, పంచాయతీ కార్యదర్శి చందు, మాజీ సర్పంచ్ విజయ నేత్య, రాజు నాయక్, గ్రామ శాఖ అధ్యక్షుడు శంకర్ , వెంకట్రామ్, కృష్ణ, అంజయ్య, రవి, నవీన్, సంతోష్ రెడ్డి పాల్గొన్నారు.

IN THE COURT OF THE HON'BLE JUNIOR CIVIL JUDGE, RANGA REDDY DISTRICT, AT CHEVELLA
OS.NO. 372 OF 2024
BETWEEN:
S. Laxmi Reddy ...Plaintiff
AND
Eega Prabhakar Reddy & others ...Defendants
To
1. Munagala Mahatha Rami Reddy S/o M.Prakash Rami Reddy, aged 45 years, Occ: Engineer, R/o H.No. 3-5-118/6/3, Krishna Nagar, Hyderguda, Rajendranagar Mandal, RR District. (Defendant No: 2)
2. Kanala Virupaksha Reddy S/o late Malla Reddy, Aged about 85 years, Occ: Retd. Employee, R/o H.No. 16-2-738/4/1, Asmangad, Malakpet, Hyderabad-500 036. ...(Defendant No: 3)
Please take the notice, that the above named Plaintiffs herein filed a Suit for Cancellation of Sale Deed and Perpetual Injunction against you before the Hon'ble Junior Civil Judge Court at Chevella, in respect of plaint schedule described suit land bearing in Sy.No. 127/EE admeasuring Ac. 8-25 gts., situated at Antharam village, Shabad Mandal, RR District, and this Hon'ble court issued the notices and summons to you and the same were send to your addresses. But you are not received the same and avoided to take the said summons and notices. But the above said suit is posted on 10-06-2025 for your appearance along with your counter and written statement or if any.
Therefore, please to attend/present in this suit on: 10th June, 2025 before the Hon'ble Junior civil judge court, At Chevella at 10.30 am either in personally or with your advocate, failing which the matter will be heard and decided in your absence by this Hon'ble court as per the available material papers/documents in record. Hence this notice. (By the court order).
Sd/- S.RAGHUNATH REDDY, Advocate
R.J. Tower, 4th Floor, Flat No: 104,
Above Lucid Diagnostic Center, Suncity, Hyd.,
Cell: 9948344621.

IN THE COURT OF THE HON'BLE JUNIOR CIVIL JUDGE, RANGA REDDY DISTRICT, AT CHEVELLA
I.A.NO. 1195 OF 2024
IN
OS.NO. 372 OF 2024
BETWEEN:
S. Laxmi Reddy ...Plaintiff
AND
Eega Prabhakar Reddy & others ...Defendants
To
1. Munagala Mahatha Rami Reddy S/o M.Prakash Rami Reddy, aged 45 years, Occ: Engineer, R/o H.No. 3-5-118/6/3, Krishna Nagar, Hyderguda, Rajendranagar Mandal, RR District. (Defendant No: 2)
2. Kanala Virupaksha Reddy S/o late Malla Reddy, Aged about 85 years, Occ: Retd. Employee, R/o H.No. 16-2-738/4/1, Asmangad, Malakpet, Hyderabad-500 036. ...(Defendant No: 3)
Please take the notice, that the above named Plaintiffs herein filed a Suit for Cancellation of Sale Deed and Perpetual Injunction against you before the Hon'ble Junior Civil Judge Court at Chevella, in respect of plaint schedule described suit land bearing in Sy.No.